بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 12.10.2018 (Telugu)**

## ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బద్రి అనుచరుల సద్గుణముల ఆసక్తికర ప్రస్తావన

### హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 12.10.2018 తేదీన - మస్జిద్ మస్జిద్ బైతుల్ ఫుతూహ్-లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

నేడు నేను ప్రస్తావించనున్న అనుచరుల సంఘటనలు, కథనములను చరిత్రలో వివరంగా భద్రపరచబడలేదు. వీరి సంక్షిప్త పరిచయము కొన్ని పదాలలో మాత్రమే ప్రస్తావించబడెను. కాని జమాఅత్ సాహిత్యములో ఒకసారి బద్రి అనుచరుల ప్రస్తావన రావలెనని నేను ఆశించుచున్నాను. అందుకే సంక్షిప్త పరిచయమున్న అనుచరులను కూడ నేను ప్రస్తావించుచున్నాను. ఈ అనుచరులు గొప్ప స్థాయి కలిగియున్నందున వీరి సంక్షిప్త పరిచయు కూడ మన కొరకు చాలా శుభదాయకమే. వీరు పేదలు, బలహీనులైనను ధర్మ రక్షణ కొరకు మొదటి వరుసలో నిలిచిరి. శత్రువు శక్తితో భయపడక అల్లాహ్ తఆలాపై సంపూర్ణ నమ్మకము కలిగియుండిరి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో విశ్వసనీయత, అభిమాన ప్రతిజ్ఞ చేసిన తరువాత అందుకు తమ ప్రాణాలు త్యాగము చేయుటకు కూడ వెనుకాడలేదు. వారీ విశ్వసనీయత ప్రతిజ్ఞను నెరవేర్చినందుకు అల్లాహ్ తఆలా వారికి స్వర్గ శుభవార్తనందించిరి. వారితో ప్రసన్నుడైనట్లు ప్రకటించెను.

(1) హజ్రత్ అబ్దుర్రబి బిన్ హఖ్ బిన్ ఔస్ ఒక అనుచరులుండిరి. వీరు బనూ ఖజ్‌రజ్‌లోని బనూ సాయిదహ్ వంశమునకు చెందినవారు. వీరు బదర్ యుద్ధములో పాల్గొనిరి. (2) మరొక అనుచరులు హజ్రత్ సల్మా బిన్ సాబిత్ బిన్ వఖష్ గలరు. హజ్రత్ సల్మా బదర్ యుద్ధములో పాల్గొన్నారు. ఉహద్ యుద్ధములో అబూసుఫ్యాన్ వీరిని హతమార్చెను. హజ్రత్ సల్మా తండ్రి సాబిత్ బిన్ వఖష్, వీరి చిన్నాన హజ్రత్ ఈఫా బిన్ వఖష్, వారి సోదరుడు హజ్రత్ అమర్ బిన్ సాబిత్ కూడ ఉహద్ యుద్ధములో అమరులైరి.

(3) ఇంకా హజ్రత్ సనాన్ బిన్ సైఫీ గలరు. వీరు ఖజ్‌రజ్‌లోని బనూ సల్మా వర్గమునకు చెందినవారు. నబ్వీ 12వ సం॥లో ముస్అబ్ బిన్ ఉమైర్ ప్రచారము వలన వారు ఇస్లాం స్వీకరించిరి. వీరు బైఅత్ ఉఖ్బా సానియా సందర్భమున 70 అనుచరులలో ఒకరు. బదర్, ఉహద్ యుద్ధములలో పాల్గొనిరి. ఖందక్ యుద్ధములో కూడ పాల్గొనిరి. ఇందులో వారు అమరులైరి. (4) మరొక అనుచరులు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్దె మనాఫ్ యుండిరి. వీరు బనూ నూమాన్ తెగకు చెందినవారు. బదర్, ఉహద్ యుద్ధములలో పాల్గొనిరి.

(5) ఇంకా హజ్రత్ ముహ్‌రిజ్ బిన్ ఆమిర్ బిన్ మాలిక్ యున్నారు. వారు బదర్ యుద్ధములో పాల్గొనిరి. ఉహద్ కొరకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం బయల్దేరిన రోజున ఉదయం వారు మృతి చెందిరి. అందుకే ఉహద్ యుద్ధములో పాల్గొన్నవారిలో వారిని లెక్కించబడెను. ఎందుకనగా వారు పాల్గొనాలని సంకల్పించిరి. (6) హజ్రత్ ఆయిజ్ బిన్ మాయిస్ అన్సారి అనుచరులున్నారు. హజ్రత్ అబూబకర్ ఖిలాఫత్ హయాంలో హిజ్రి 12వ సం॥లో యమామ యుద్ధములో అమరులైరి. (7) హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ సల్మా బిన్ మాలిక్ అన్సారి యుండిరి. బదర్ యుద్ధములో పాల్గొనిరి. ఉహద్ యుద్ధములో అమరులైరి. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ సల్మా అమరులైనప్పుడు వారిని మరియు హజ్రత్ మజ్‌జర్ బిన్ జయాద్‌ను ఒకే చద్దరులో చుట్టి ఒంటెపై పెట్టి మదీనా చేర్చబడెను. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ సల్మా తల్లి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి, ఇట్లనిరి. ఓ రసూలుల్లాహ్! నా కుమారుడు బదర్ యుద్ధములో పాల్గొనెను. ఉహద్ యుద్ధములో అమరుడయ్యెను. అతన్ని నా వద్దకు తీసుకొని రావలెనని అనగా అతన్ని మదీనాలో సమాధి చేయవలెనని నేను ఆశించుచున్నాను. తద్వారా అతని సామీప్యముతో నేను నా ప్రేమను పొందగలను. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుమతించిరి. (8) మరో అనుచరులు హజ్రత్ మస్ఊద్ బిన్ ఖల్ద యున్నారు. వీరు బదర్, ఉహద్ యుద్ధములలో పాల్గొనిరి. (9) మరో అనుచరులు హజ్రత్ మస్ఊద్ సాద్ అన్సారి యున్నారు. బీరె మవూన సంఘటనలో అమరులైరి. కాని ముహమ్మద్ బిన్ అమారహ్, అబూనయీమ్ కథనము మేరకు వీరు ఖైబర్

యుద్ధములో అమరులైనారు. (10) మరో అనుచరులు జైద్ బిన్ అస్లమ్ యున్నారు. వీరు అన్సారి అనుచరులు. బదర్, ఉహద్ యుద్ధములో పాల్గొనిరి. హజ్రత్ అబూబకర్ ఖిలాఫత్ హయాంలో తలీహ బిన్ ఖువైలద్ అల్ అసదీకి వ్యతిరేకంగా యుద్ధము చేయుచు మృతి చెందిరి.

(11) మరో అనుచరులు అబుల్ మున్జిర్ యజీద్ బిన్ ఆమిర్ యున్నారు. బైఅత్ ఉఖ్బా, బదర్, ఉహద్ యుద్ధములలో పాల్గొనిరి. (12) మరో అనుచరులు హజ్రత్ అమర్ బిన్ సాలబ అన్సారి యున్నారు. వారు బదర్, ఉహద్ యుద్ధములో పాల్గొనిరి. హజ్రత్ అమర్ బిన్ సాలబ ఇట్లు ఉల్లేఖించిరి. సియాల అను చోట రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో భేటి అయినాను. ఇక్కడే ఇస్లాం స్వీకరించితిని. వారు సల్లం నా తలపై తమ హస్తము వాల్చిరి. వంద సంవత్సరముల వయసులో కూడ హజ్రత్ అమర్ బిన్ సాలబ తలపై ఏ చోట రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం హస్తము వాల్చిరో అక్కడ తల వెంట్రుకలు తెల్లబడలేదు. (13) మరొక అనుచరులు హజ్రత్ ఖాలిద్ హారిస్ బిన్ ఖైస్ బిన్ ఖాలిద్ బిన్ ముఖ్లద్ యుండిరి. వారు బైఅత్ ఉఖ్బా, బదర్ యుద్ధముతో పాటు ఇతర యుద్ధములన్నిటిలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్‌తో కలిసి యమామ యుద్ధములో పాల్గొని గాయాలపాలైరి. ఆ గాయము మానిపోయెను. కాని హజ్రత్ ఉమర్ హయాంలో ఆ గాయము మరల పగిలిపోయినందున వారు మృతి చెందిరి. అందుకే యమామ యుద్ధ అమరులలో వారిని పరిగణిస్తారు. (14) మరో అనుచరులు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ సాలబ అల్ బల్వీ అన్సారి యుండిరి. వారు బదర్, ఉహద్ యుద్ధములలో పాల్గొనిరి. (15) హజ్రత్ మహాబ్ బిన్ సాలబ అని మరో అనుచరులుండిరి. బైఅత్ ఉఖ్బాలో హజ్రత్ మహాబ్ బిన్ సాలబ పాల్గొనిరి. తమ సోదరుడు హజ్రత్ మహాబ్ బిన్ సాలబతో కలిసి బదర్, ఉహద్ యద్ధములలో పాల్గొనిరి. (16) మరో అనుచరులు హజ్రత్ మాలిక్ బిన్ మస్ఊద్ అన్సారి యుండిరి. వారు బదర్, ఉహద్ యద్ధములలో పాల్గొనిరి. (17) మరొక అనుచరులు అబ్దుల్లాహ్ బిన్ ఖైస్ బిన్ సఖర్ అన్సారి యున్నారు. అన్సార్‌లోని బనూ సల్మా వర్గమునకు చెందినవారు. వారు తమ సోదరుడు మాబద్ బిన్ ఖైస్‌తో కలిసి బదర్, ఉహద్ యద్ధములలో పాల్గొనిరి. (18) మరొక అనుచరులుహజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబస్ అన్సారి ఒక అనుచరులుండిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి బదర్ యుద్ధము, ఆ తరువాత సంభవించిన యుద్ధములన్నిటిలో పాల్గొనిరి. (19) మరొక అనుచరులు హజ్రత్ మాతబ్ బిన్ ఖషీర్ అన్సారి అనుచరులొకరుండిరి. వీరు బదర్, ఉహద్ యుద్ధములలో పాల్గొనిరి. (20) మరొక అనుచరులు హజ్రత్ సవాద్ బిన్ రజన్ అన్సారి యుండిరి. వీరు బదర్, ఉహద్ యుద్ధములలో పాల్గొనిరి.

(21) హజ్రత్ ముతి బిన్ ఔఫ్ ఒక అనుచరులుండిరి. రెండవ ప్రస్థానములో పాల్గొనిరి. హజ్రత్ ముతి బిన్ ఔఫ్ బదర్, ఉహద్, ఖందక్ యుద్ధములతో పాటు అన్ని యుద్ధములలో ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. వారు హిజ్రి 57వ సం॥ 78 సం॥ల వయసులో మృతి చెందిరి. (22) హజ్రత్ బజీర్ బిన్ అబీ బజీర్ అనుచరులొకరుండిరి. బదర్, ఉహద్ యుద్ధములలో పాల్గొనిరి. (23) మరొక అనుచరులు హజ్రత్ ఆమిర్ బకీర్ యుండిరి. బదర్ యుద్ధములో పాల్గొనిరి. వారితో పాటు వారి సోదరులు హజ్రత్ అయాస్ బిన్ బకీర్, హజ్రత్ ఆఖిల్ బిన్ బకీర్, హజ్రత్ ఖాలిద్ బిన్ బకీర్ కూడ బదర్ యుద్ధములో పాల్గొనిరి. వీరందరు తరువాతి యుద్ధములన్నిటిలో కూడ పాల్గొనిరి. అ సోదరులుందరు దారె అర్ఖమ్‌లో ఇస్లాం స్వీకరించిరి. హజ్రత్ ఆమిర్ బకీర్ యమామ యుద్ధములో అమరులైరి. (24) మరొక అనుచరులు హజ్రత్ అమర్ బిన్ సురాఖ బనిల్ మూతమర్ యుండిరి. బదర్, ఉహద్. ఖందక్‌తో పాటు ఇతర యుద్ధములన్నిటిలో పాల్గొన్నారు. హజ్రత్ ఆమిర్ బిన్ రబీఅ ఇట్లు ఉల్లేఖించిరి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మమ్ములను నఖ్ల యుద్ధమునకు పంపిరి. మా వెంట హజ్రత్ అమర్ బిన్ సురాఖ కూడ యుండిరి. వారు అతి బక్కగా పొడుగ్గా యుండిరి. ప్రయాణములో వుండగానే హజ్రత్ అమర్ బిన్ సురాఖ తన కడుపు పట్టుకొని కూర్చొనిరి. ఆకలి ఎక్కువగా యున్నందున నడవలేకపోయిరి. మేమొక రాయి తీసుకొని వారి కడపునకు గట్టిగా కట్టివేసితిమి. అనంతరం వారు మాతో కలిసి నడవడం మొదలు పెట్టిరి. అరబ్‌లోని ఒక వర్గము వద్దకు మేము చేరకొంటిమి. ఆ వర్గము వారు మాకు ఆతిథ్యమిచ్చిన తరువాత మేము మరల ప్రయాణము మొదలు పెట్టితిమి. భోజనము చేసిన తరువాత హజ్రత్ అమర్ బిన్ సురాఖ ఇట్లనిరి. మానవుని రెండు కాళ్లు అతని కడుపును మోస్తాయని నేను భావించేవాడిని. కాని వాస్తవనాకి కడుపు కాళ్లను మోస్తుందని నాకు నేడే తెలిసినది. వారు హజ్రత్ ఉస్మాన్ ఖిలాఫత్

హయాంలో మృతి చెందిరి. (25) హజ్రత్ సాబిత్ బిన్ హజాల్ అని ఒక అనుచరులుండిరి. బదర్, ఉహద్, ఖందక్‌తో పాటు అన్ని యుద్ధములలో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. హిజ్రి 12వ సం॥ హజ్రత్ అబూబకర్ ఖిలాఫత్ హయాంలో యమామ యుద్ధములో అమరులైరి.

(26) మరొక అనుచరులు హజ్రత్ సబీహ్ బిన్ ఖైస్ వున్నారు. వీరు అన్సారి ఖజ్‌రజ్‌నకు చెందినవారు. బదర్, ఉహద్ యుద్ధములో పాల్గొన్నారు. వీరి తల్లి పేరు ఖదీజ బిన్తె అమర్ బిన్ జైద్. హజ్రత్ సబీహ్‌కు అబ్దుల్లాహ్ అను నామము గల ఒక కుమారుడుండెను. హజ్రత్ ఇబాద్ బిన్ ఖైస్ మరియు జైద్ బిన్ ఖైస్ వారి సోదరులు. వీరు హజ్రత్ అబూదర్దాకు చిన్నాన. (27) మరొక అనుచరులు హజ్రత్ ఖబ్బాబ్ రజియల్లాహు అన్‌హు బిన్ మౌలా అత్బ బిన్ ఘజ్వాన్ యుండిరి. వీరు హజ్రత్ మౌలా అత్బ బిన్ ఘజ్వాన్ స్వతంత్ర బానిస. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు వలస వెళ్లేముందు వారిని హజ్రత్ తమీమ్ మౌలా ఖరాష్ బిన్ అస్మకు సోదరులుగా చేసిరి. హజ్రత్ ఖబ్బాబ్ రజియల్లాహు అన్‌హు బదర్, ఉహద్, ఖందక్‌తో పాటు ఇతర యుద్ధములన్నిటిలో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. హిజ్రి 19వ సం॥లో వారు మదీనాలో మృతి చెందిరి. అప్పుడు వారి వయసు 50 సం॥లుండెను. వారి అంత్యక్రియ ప్రార్థన హజ్రత్ ఉమర్ చదవించిరి. (28) మరో అనుచరులు హజ్రత్ సుఫ్యాన్ రజియల్లాహు అన్‌హు బిన్ నసర్ అన్సారి యుండిరి. ఖజ్‌రజ్ వర్గములోని బనూ జౌషమ్ వంశమునకు చెందినవారు. బదర్, ఉహద్ యుద్ధములో వారు పాల్గొనిరి. ఒక కథనము ప్రకారము ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ సుఫ్యాన్‌ను హజ్రత్ తుఫైల్ బిన్ హారిస్‌నకు సోదరులుగా చేసిరి. (29) మరో అనుచరులు అబూ మఖ్షి అత్తాయి వుండిరి. వీరు ఉర్ఫ్ అబూ మఖ్షితోనే ప్రసిద్ధి చెందిరి. వీరి పేరు సుఐద్ బిన్ మఖ్షి కాగా అబూమఖ్షి అత్తాయి బనూ అసద్‌నకు ప్రతిపక్షము. ఆరంభ వలసదారులలో ఒకరు. బదర్ యుద్ధములో పాల్గొనిరి. (30) మరొక అనుచరులు హజ్రత్ వహబ్ బిన్ అబి సర్రహ్ యుండిరి. మూసా బిన్ అక్బ కథనము ప్రకారము వీరు తమ సోదరులు అమర్‌తో కలిసి బదర్ యుద్ధములో పాల్గొనిరి.

(31) మరొక అనుచరులు హజ్రత్ తమీమ్ మౌలా బనూ అన్సారి యుండిరి. వీరు బనూ ఘలమ్ అస్సలమ్ ద్వారా స్వతంత్రత పొందిన బానిస. వీరు బదర్, ఉహద్ యుద్ధములో పాల్గొనిరి. (32) మరొక అనుచరులు హజ్రత్ అబుల్ హమ్రా మౌలా హజ్రత్ హారిస్ బిన్ అఫ్రా యుండిరి. వారు బదర్, ఉహద్ యుద్ధములలో పాల్గొనిరి. బదర్ యుద్ధములో హజ్రత్ మఆజ్ హజ్రత్ ఔఫ్, హజ్రత్ మూఆజ్, వారి ద్వారా స్వతంత్రత పొందిన బానిస అబుల్‌హమ్రా వద్ద ఒక ఒంటె యుండెను. దానిపై వారు వంతులవారీగా స్వారి అయ్యేవారు. (33) మరొక అనుచరులు హజ్రత్ అబూసర్రహ్ బిన్ అబి రుహుమ్ యుండిరి. వీరి తల్లి బరా బిన్తె అబ్దుల్ ముత్తలిబ్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మేనత్త (తండ్రి సోదరి). హజ్రత్ అబూసర్రహ్ ఎబిసీనియా, మదీనా వైపు రెండు సార్లు వలస చేసిరి. మదీనాకు ప్రస్థానము చేసిన తరువాత వారు మున్జిర్ బిన్ ముహమ్మద్ వద్ద నివాసముండిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వీరిని సల్మా బిన్ సలామాకు సోదరులుగా చేసిరి. బదర్, ఉహద్, ఖందక్‌తో పాటు ఇతర యుద్ధములన్నిటిలో వీరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. వారు హజ్రత్ ఉస్మాన్ ఖిలాఫత్ హయాంలో మృతి చెందిరి. (34) హజ్రత్ సాబిత్ బిన్ అమర్ బిన్ జైద్ అను మరొక అనుచరులుండిరి. వారు బనూ నజ్జార్ వంశమునకు చెందినవారని ఇబ్నె ఇస్‌హాక్, జుహ్రి తెలిపిరి. బదర్ యుద్ధములో పాల్గొని, ఉహద్ యుద్ధములో అమరులైరి. (35) మరొక అనుచరులు హజ్రత్ అబుల్ ఆవర్ బనిల్ హారిస్ యుండిరి. వీరి తల్లి ఉమ్మె నియార్ బిన్తె అయాస్ బిన్ ఆమిర్ యుండిరి. బదర్, ఉహద్ యుద్ధములలో పాల్గొనిరి.

(36) మరొక అనుచరులు హజ్రత్ అబస్ బిన్ ఆమిర్ బిన్ అది యుండిరి. వీరి తల్లి పేరు ఉమ్ముల్ బనీన్ బిన్తె జహీర్ బిన్ సాలబ. బైఅతె ఉఖ్బాలోని 70 అనుచరులలో వీరు కూడ యుండిరి. బదర్ యుద్ధము, ఉహద్ యుద్ధములో వీరు పాల్గొనిరి. (37) మరొక అనుచరులు హజ్రత్ అయాస్ బిన్ బకీర్ యుండిరి. వారు బనూ అదినకు ప్రతిపక్షమైన బనూ సాద్ బిన్ లైస్ వర్గమునకు చెందిన వారు. హజ్రత్ ఆఖిల్, హజ్రత్ ఆమిర్, హజ్రత్ అయాస్, హజ్రత్ ఖాలిద్ మూకుమ్మడిగా దారె అర్ఖమ్‌లో ఇస్లాం స్వీకరించిరి. మదీనాకు ప్రస్థానము చేసిన తరువాత రఫా బిన్ అబ్దుల్ మున్జిర్ వద్ద నివాసముండిరి. వారి తల్లి తరపున మరో ముగ్గురు సోదరులుండిరి. వీరందరు బదర్ యుద్ధములో పాల్గొనిరి. ఇబ్నె యూనుస్ ఇట్లనిరి. అయాస్ ఈజిప్టు విజయములో కూడ పాల్గొనిరి. హిజ్రి 34వ సం॥లో మృతి చెందిరి. మరో కథనము

ప్రకారము హ॥జ్రత్ అయాస్ యమామ యుద్ధములో అమరులైరి. (38) మరొక అనుచరులు హ॥జ్రత్ మాలిక్ బిన్ నమీలా యుండిరి. వారి తల్లి పేరు నమీలా. వారు మజీనా తెగకు చెందిన వారు. ఈ తెగ ఔస్ తెగలోని బనీ ముఆవియా శాఖ ప్రతిపక్షముగా యుండెను. బదర్, ఉహద్ యుద్ధములో పాల్గొనిరి. ఉహద్ యుద్ధములో అమరులైరి. (39) మరొక అనుచరులు హ॥జ్రత్ అయిూస్ బిన్ ఖతాదహ్ బిన్ రబీఅ యుండిరి. వీరు అన్సార్ తెగ ఔస్ వర్గమునకు చెందిన వారు. బదర్ యుద్ధములో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. ఉహద్ యుద్ధములో అమరులైరి. హ॥జ్రత్ ఖన్సా బిన్ ఖజామ్, హ॥జ్రత్ అనీస్ బిన్ ఖతాదహ్‌తో వివాహమాడిరి. వారు అమరులైనప్పుడు హ॥జ్రత్ ఖన్సా గారి తండ్రి వారి వివాహము మజీనా తెగకు చెందిన ఒక వ్యక్తితో చేయించిరి. కాని ఆమె అతన్ని ద్వేషించేది. కనుక ఆమె రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చెను. వారు సల్లల్లాహు అలైహి వసల్లం హ॥జ్రత్ ఖన్సా వివాహమును రద్దు చేసిరి. అనంతరం హ॥జ్రత్ ఖన్సా హ॥జ్రత్ అబూలబాబతో వివాహము చేసుకొనిరి. వివాహ బంధములలో స్త్రీ స్వేచ్ఛకు ఇదొక ఉదాహరణ. తమ కుమార్తెల విషయములో బలవంతము చేయువారు గమనించవలెను. (40) మరొక అనుచరులు హ॥జ్రత్ రాఫి బిన్ అన్జదహ్ అన్సారి యుండిరి. వారి తండ్రి పేరు అబ్దుల్ హారిస్ కాగా వారి తల్లి పేరు అన్జదహ్. బదర్, ఉహద్, ఖందక్ యుద్ధములలో పాల్గొనిరి. ఆంహ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హ॥జ్రత్ రాఫి బిన్ అన్జదహ్ మరియు హ॥జ్రత్ హుసేన్ బిన్ హారిస్ మధ్య సోదరభావమును ఏర్పాటు చేసిరి.

(41) మరొక అనుచరులు హ॥జ్రత్ ఖలీదహ్ బిన్ ఖైస్ యుండిరి. వారి తల్లి పేరు ఆదామ్ బనిల్ యఖీన్. ఆమె బనూ సల్మా వర్గమునకు చెందినవారు. బదర్, ఉహద్ యుద్ధములలో పాల్గొనిరి. వారి సోదరుని పేరు ఖల్లాద్. కొందరు చరిత్రకారుల ప్రకారము వీరు కూడ బద్రి అనుచరులలోని ఒకరు. (42) మరొక అనుచరులు హ॥జ్రత్ సఖఫ్ బిన్ అమర్ యుండిరి. వారు ఆరంభ వలసదారులలో ఒకరు. బదర్, ఉహద్, ఖందక్, ఖైబర్ యుద్ధములలో పాల్గొనిరి. ఖైబర్ యుద్ధములో వారు అమరులైరి. (43) మరొక అనుచరులు హ॥జ్రత్ సబ్రహ్ బిన్ ఫాతిక్ యుండిరి. వీరు ఖరీమ్ బిన్ ఫాతిక్ సోదరులు. బనూ అసద్ వంశమునకు చెందినవారు. వీరి తండ్రి పేరు ఫాతిక్ బనిల్ ఖరమ్. ఐమన్ బిన్ ఖరీమ్ ఇట్లు ఉల్లేఖించిరి. నా తండ్రి, చిన్నాన ఇద్దరు బదర్ యుద్ధములో పాల్గొనిరి. నేను ఒక ముస్లింతో యుద్ధము చేయనని వారు నాతో గట్టి వాగ్దానము తీసుకొనిరి. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు తెలిపినట్లు వీరు ఉల్లేఖించిరి. దయామయుడైన అల్లాహ్ హస్తములో త్రాసు గలదు. అతడు కొన్ని జాతులకు ప్రగతి అందించును. మరికొన్ని జాతులకు క్షీణత కలిగించును. వారు హ॥జ్రత్ అబూదర్దా సమీపము నుండి వెళ్ళిరి. సబ్రహ్‌కు తోడుగా ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జ్యోతి గలదని అనిరి.

ఇప్పుడు జుమా తరువాత రెండు అంత్యక్రియ ప్రార్థనలు చదివింతునని ఖుత్బా చివరలో హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా ప్రకటించిరి. వీరిలో మొదటిది ఉమ్ము అద్నాన్ ఇస్మాయీల్ మలేషియా జమాఅత్ అధ్యక్షుల వారిది. దివి 8 అక్టోబర్‌న 74 స॥ల వయసులో మృతి చెందిరి.-اناللهواناالیہراجعون రెండవది చౌధ్రి ఖలీల్ అహ్మద్ రబ్వా గారి సతీమణి హమీద బేగం గారిది. 5 అక్టోబర్ తేదీన 84 సం॥ల వయసులో వీరు మృతి చెందిరి.-اناللهواناالیہراجعون

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

To,

........................................................................

........................................................................

........................................................................